## బి.ఏ., బి.కాం., బి.యస్‌సి., తదితర ప్రోగ్రాములు

## అంశం: జనరల్ తెలుగు సెమిస్టర్-3

## కోర్సు-3 : సృజనాత్మక రచన

**యూనిట్ల సంఖ్య:5** **పీరియడ్ల సంఖ్య:60**

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు.
2. విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజికవ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశాలైన 'వర్ణం-పదం-వాక్యా'ల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, వాగ్రూప- లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు.
3. భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు. రచనా, భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు.
4. ప్రాచీన పద్యరచనతో పాటు ఆధునిక కవిత, కథ, వ్యాసం, మొదలైన సాహిత్యప్రక్రియల నిర్మాణాలకు సంబంధించిన సిద్ధాంతవిషయాలను నేర్పడంతో పాటు వారిలో రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.
5. సృజన రంగం, ప్రసారమాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.
6. అనువాద రంగంలో నైపుణ్యం సంపాదించగలరు.

## పాఠ్య ప్రణాళిక

**యూనిట్-I: వ్యక్తీకరణ నైపుణ్యాలు**

1. వినతి పత్రాలు, ఫిర్యాదులు
2. లేఖలు :- అధికారిక, వ్యక్తిగత లేఖలు
3. పోస్టర్లు, కరపత్రాలు

**యూనిట్-II సృజనాత్మక రచన**

| | | |
|---|---|---|
| 4. కవితా రచన | : | ఉత్తమ కవిత - లక్షణాలు |
| 5. కథారచన | : | ఉత్తమ కథ - లక్షణాలు |
| 6. వ్యాస రచన | : | ఉత్తమ వ్యాసం-లక్షణాలు |

**యూనిట్-III: అనువాద రచన**

7. అనువాదం-నిర్వచనం, అనువాద పద్ధతులు,
8. అనువాద సమస్యలు-భౌగోళిక,భాషా,సాంస్కృతిక సమస్యలు, పరిష్కారాలు
9. అభ్యాసము :ఆంగ్లం నుండి తెలుగుకు,తెలుగు నుండి ఆంగ్లానికి ఒక పేరానుఅనువదించడం

**యూనిట్ IV మాధ్యమాలకు రచన-1 (ముద్రణామాధ్యమం/ప్రింట్ మీడియా)**

10. ముద్రణామాధ్యమం (అచ్చుమాధ్యమం) : పరిచయం, పరిధి, వికాసం
11. వివిధ రకాల పత్రికలు-పరిశీలన, పత్రికాభాష, శైలి, వైవిధ్యం
12. పత్రికా రచన : వార్తా రచన, సంపాదకీయాలు, సమీక్షలు-అవగాహన

**యూనిట్ V మాధ్యమాలకు రచన-2 (ప్రసార మాధ్యమం/ఎలక్ట్రానిక్ మీడియా)**

13. ప్రసారమాధ్యమాలు : నిర్వచనం, రకాలు, విస్తృతి, ప్రయోజనాలు
14. శ్రవణ మాధ్యమాలు - రచన: రేడియో రచన, ప్రసంగాలు, నాటికలు, ప్రసార సమాచారం
15. దృశ్యమాధ్యమాలు - రచన: వ్యాఖ్యానం (యాంకరింగ్), టెలివిజన్ రచన

**ఆధార గ్రంథాలు/వ్యాసాలు:**

1. వ్యక్తీకరణ నైపుణ్యాలు - చూ. 1. అధ్యాపకులు విద్యార్థులకు నేర్పవచ్చు.
2. అందుబాటులోని గ్రంథాలను పరిశీలించవచ్చు.

2. ఉత్తమ కవిత-లక్షణాలు - చూ. నవ్యకవిత్వ లక్షణములు- ఆచార్య సి.నారాయణరెడ్డి ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయములు, ప్రయోగములు: చతుర్థ ప్రకరణము.

3. ఉత్తమ కథ-లక్షణాలు - చూ.కథాశిల్పం-వల్లంపాటి వెంకటసుబ్బయ్య, పుటలు 11-17

4. ఉత్తమ వ్యాసం-లక్షణాలు- చూ.చదువు-సంస్కృతి (వ్యాసం) - కొడవటిగంటి కుటుంబరావు

5. అనువాద రచన - చూ.1. అనువాద సమస్యలు - రాచమల్లు రామచంద్రారెడ్డి పుటలు 61-75, 85-94
2. అనువాదన పద్ధతులు ఆచరణ సమస్యలు-చేకూరి రామారావు "భాషాంతరంగం", పుటలు 130-146, తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ

6. ముద్రణా మాధ్యమం - చూ. మాధ్యమాలకు రచన, పుటలు 9-12 - డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

7. పత్రికా భాష - చూ. మాధ్యమాలకు రచన, పుటలు 67-74 - డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

8. పత్రికా రచన - చూ. తెలుగు- మౌలికాంశాలు, పుటలు 59-69 - డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

9. ప్రసార మాధ్యమాలు - చూ. మాధ్యమాలకు రచన, పుటలు 3-10 - డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

10. రేడియో రచన - చూ.మాధ్యమాలకు రచన, పుటలు 141-148 - డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

11. వ్యాఖ్యానం (యాంకరింగ్) - చూ.మాధ్యమాలకు రచన, పుటలు 178-181 - డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

12. టెలివిజన్ రచన - చూ.మాధ్యమాలకు రచన, పుటలు 153-160 - డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

13. తెలుగు జర్నలిజం - డా॥ బూదరాజు రాధాకృష్ణ

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు**

1. విద్యార్థుల చేత స్థానిక సమస్యలపైన లేఖలను, వినతిపత్రాలను వ్రాయించడం.
2. విద్యార్థులచేత తెలుగుభాషా సాహిత్యాలపై ప్రసంగవ్యాసం ఇప్పించడం (సెమినార్/ అసైన్‌మెంట్)
3. వ్యాసరచన, లేఖారచన, స్వీయకవితలు రాయించి, తరగతిలో చదివింపచేయడం మొదలైనవి.
4. వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులచేత సదస్సు నిర్వహణ, వ్యాఖ్యానం (యాంకరింగ్) చేయించడం.
5. సమకాలీన భాషాసమస్యలపై / ఉద్యమాలపై/సాంఘిక సమస్యలపై 'బృందచర్చ' (Group Discussion) నిర్వహింపచేయడం.
6. తెలుగుభాషా దినోత్సవం/అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం మొదలైన రోజుల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులచేత నిర్వహింపజేయడం, వాటిపై సమీక్షలు/పత్రికా ప్రకటన లురాయించడం.
7. సమకాలీన సంఘటనలపై సామాజిక మాధ్యమాల్లో/ టి.వి.ల్లో జరిగే చర్చలను నమోదు చేయించి సంకలనం చేయడం.
8. సాంస్కృతిక / చారిత్రక ప్రాశస్త్యం కలిగిన కట్టడాలు , దేవాలయాలు, కళానిలయాలను 'బృందపర్యటన/ క్షేత్ర పర్యటన' ద్వారా విద్యార్థులచేత సందర్శింపజేయడం.

## ❖ ప్రశ్నాపత్ర నమూనా ❖

### అ–విభాగము

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు – ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్న ఇస్తూ, మొత్తం ఎనిమిది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి. 5×5=25 మా.

### ఆ–విభాగము

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు–ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా <u>రెండు</u> ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నక ం సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5. 5×10=50 మా.

## ❖ మాదిరి ప్రశ్నాపత్రం ❖

### అ–విభాగము

క్రింది వానిలో ఐదింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 8వ ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం రాయాలి. ప్రతి సమాధానానికి 5 మార్కులు. 5×5=25 మా.

1. లేఖ – ప్రయోజనాలు
2. కరపత్రాలు – నిర్వచనం
3. టెలివిజన్ రచన
4. రేడియో రచన
5. ఉత్తమ వ్యాసం–లక్షణాలు
6. సంశ్లిష్ట వాక్యం
7. సంపాదకీయాలు
8. క్రింది అంశాన్ని తెలుగులోకి అనువదించి రాయండి.

To many, Indian thought, Indian manners, Indian customs, Indian Philosophy, Indian Literature are repulsive at the first sight; but let them preservere, let them read, let them become familiar with the great principles underlying these ideas, and it is ninety-nine to one that the charm will come over them, and fascination will be the result. Slow and silent, as the gentle dew that falls in the morning, unseen and unheard yet producing, a most tremendous result, has been the work of the calm, patient, all-suffering spiritual race upon the World of thought.

### ఆ–విభాగము

క్రింది వానిలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ప్రతి సమాధానానికి 10 మార్కులు. 5×10=50 మా.

9. వినతిపత్రాల ఆవశ్యకత, లక్షణాలు, నిర్మాణాన్ని వివరించండి. (లేదా)

   లేఖా నిర్వచనం, లక్షణాలు, రకాలను వివరించండి.

10. ఉత్తమ కవితా లక్షణాలను విశ్లేషించండి.

    (లేదా)

    ఉత్తమ కథా లక్షణాలను వివరించండి.

11. అనువాద సమస్యలను, వాటి పరిష్కారాలను గూర్చి రాయండి.

    (లేదా)

    అనువాద లక్షణాలను వివరిస్తూ, అనువాద పద్ధతులను గురించి రాయండి.

12. ముద్రణా మాధ్యమాన్ని పరిచయం చేస్తూ; దాని పరిధి, వికాసాలను వివరించండి.

    (లేదా)

    పత్రికా రచనను గురించి విశ్లేషణాత్మక వ్యాసం రాయండి.

13. ప్రసార మాధ్యమాల విస్తృతి, ప్రయోజనాలను సమీక్షించండి.

    (లేదా)

    యాంకరింగ్ నిర్వహణ, తీరుతెన్నులను వివరించండి.